రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ
- ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

సదస్సులో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ

ఏటూరునాగారం, అక్టోబర్ 25 : కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ సూచించారు. వానకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేయాల్సిన పద్ధతులపై స్థానిక రైతు వేదికలో శుక్రవారం ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, బుక్ కీపర్లు, వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతులకు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ చెల్లింపులపై వివరించారు. శిక్షణలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, పౌర సరఫరాల అధికారి ఫైసల్ హుస్సేన్, డీసీవో సర్దార్‌సింగ్ పాల్గొన్నారు.

పశు గణన పారదర్శకంగా చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25: జిల్లాలో పశు గణన పారదర్శకంగా నిర్వహించి సమగ్ర సమచారం అందజేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పశు గణన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించి, 21వ అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి కృషి అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారన్నారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, బాతులు, కోళ్లు, వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని తెలిపారు. గణన సేకరణలో జిల్లాలో 56 మంది సిబ్బంది, 11 మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొంటున్నట్లు చెప్పారు. సేకరించిన సమాచారం ఎప్పటికప్పుడు పశు గణన యాప్‌లో నిక్షిప్తం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, సహాయ సంచాలకులు డాక్టర్ గోపాలకృష్ణమూర్తి, వెంకన్న, పశు వైద్యులు డాక్టర్ ప్రశాంత్, తిరుపతి పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం కావాలి : ఎస్పీ

నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ శబరీష్

ములుగురూరల్, అక్టోబర్ 25 : పోలీసులు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ముందుగా ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు, వాటి పురోగతిపై సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తూ ఆర్థిక నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. గంజాయి తరలించినా, విక్రయించిన వారిపై హిస్టరీ షీట్‌లను తెరవాలని సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేశామని, గంజాయి విక్రయదారులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. జిల్లా ప్రారంభం నుంచి అన్ని సరిహద్దుల వరకు 370సీసీ టీవీ కెమెరాలను అమర్చి నేర నియంత్రణకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సదానందం, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరువలేనివి

గోవిందరావుపేట, అక్టోబర్ 25 : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల సేవలు మరువలేనివని చల్వాయి 5వ బెటాలియన్ కమాండెంట్ టీ అలెక్స్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వ బెటాలియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కమాండెంట్ ఎన్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు కార్తీక్, సాల్మాన్‌రాజ్, అన్నయ్య, రాంప్రసాద్ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న కమాండెంట్ అలెక్స్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్స్ పోయినది

నేను అనగాని వంచ రామ్ మోహన్ రెడ్డి S/o ఆరిరెడ్డి R/o. 23-6-85.సిగ్నేచర్ హోమ్స్, హంటర్ రోడ్,హనుమకొండ మనవి చేయునది.నేను దిన17-10-2024 రోజున అదాలత్ ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా నాయొక్క భూమి డాక్యుమెంట్లు నెం. 3873/2011,3874/3011 గలిపోయినవి,కావున ఇట్టి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పైన తెలిపిన నా అడ్రస్ లోగాని,కింద తెలిపిన ఫోన్ నంబరులో గాని సంప్రదించి అందచేయగలరు.
9866552186

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (OLD NAME), R/o H.No.1-1-218/A/1, prashanthNagar,Waddepally, Hanamkonda Mdl,. Hanumakonda Dist.506004, Hereby I declare that,I have changed My Name to ALLAM VINOD REDDY (NEW NAME).
NTW-425

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జీతాలు ఇవ్వాలని జీపీ సిబ్బంది వేడుకోలు

మహాముత్తారం, అక్టోబర్ 25 : తమకు ఐదు నెలల నుంచి వేతనాలు రావడంలేదని కారోబార్లు, జీపీ సిబ్బంది అధికారులను శుక్రవారం ఒక ప్రకటనలో వేడుకున్నారు. మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్, రేగులగూడెం, స్తంభంపల్లి(పీకే) సింగారం గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు బదిలీపై వెళ్లగా వారి స్థానంలో ఎవరినీ నియమించలేదన్నారు. దీంతో తమకు జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ఇప్పటికైన అధికారులు స్పందించి తమకు వేతనాలు చెల్లించాలని వారు కోరుతున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వెంకటాపూర్, అక్టోబర్ 25 : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్ రవి శుక్రవారం తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందజేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్ల కోసం ప్రైవేట్ యాజమాన్యాలకు విద్యార్థులే చెల్లించి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో పైచదువులకు వెళ్లలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో తక్షణమే పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాల డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు రవితేజ, కమిటీ సభ్యులు భరత్, రాము, సిద్ధు, రాజు, పవన్, ఆదిత్య, గణేశ్ పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు ఆంక్షలు బాధాకరం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్
- ఉద్రిక్తతల నడుమ కుమ్రంభీం విగ్రహావిష్కరణ

కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

మల్హార్, అక్టోబర్ 25 : 'పదేళ్లు మంథని నియోజకవర్గ ప్రజలం స్వేచ్ఛగా బతికినం.. ఇప్పుడు మళ్లీ చీకటి పాలన వచ్చింది.. మమ్మల్ని గౌరవించకపోయినా...మహనీయులను గౌరవించండి.. అంతేగాని వారిని అవమానించేలా అడ్డుపడితే చూస్తూ ఊరుకోం.. కుమ్రంభీం విగ్రహాన్ని ఇంత భయంభయంగా ఏర్పాటు చేసుకోవడం బాధాకరం'' అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. మంథని నియోజకవర్గం అంతటా మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి తీరుతామని స్పష్టం చేశారు. మల్హార్ మండలం కొయ్యూరులో శుక్రవారం ఉద్రిక్తతల నడుమ కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు పోలీసులు అడుగడుగునా అడ్డు పడుతున్నారనీ, ఎన్ని అడ్డంకులు సృష్టించినా త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా మా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి తీరుతామన్నారు. మంథని ప్రజల్లో చైతన్యం తేవాలన్న తపన కోసమే దేశం గర్వించదగ్గ మహనీయులు కుమ్రంభీం, చాకలి ఐలమ్మ, సర్దార్ పాపన్న, కొండా లక్ష్మణ్, జయశంకర్, మహాత్మా జ్యోతిరావు పూలె, అంబేద్కర్ విగ్రహాలను స్థాపించుకుంటున్నామన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం చేతబట్టుకొని ఢిల్లీలో తిరుగుతున్నాడని, మంథనిలో కూడా కాంగ్రెసోళ్లు రాజ్యాంగం చేతబట్టి తిరిగే రోజులు రావాలన్నారు. మహనీయుల విగ్రహాలు రోడ్ల మీద ఉండొద్దని ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. మీ కాంగ్రెస్ జెండా మోసిన మేకల లింగయ్య విగ్రహాన్ని కాంగ్రెసోళ్లే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇవాళ కుమ్రంభీం విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి తన సోదరుడు రమేశ్ కొయ్యూరులో గురువారం రాత్రి విగ్రహ స్థాపన పూర్తయ్యేంత వరకు భయంగా గడిపాడని, ఇలాంటి పరిస్థితులు మంథనిలో మళ్లీ రావడం దురదృష్టకరమన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.. కుమ్రంభీం పోరాట స్ఫూర్తిగా ఆదివాసీల హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. కాగా, కొయ్యూరులో విగ్రహావిష్కరణ అనేక ఉద్రిక్తతల నడుమ సాగింది. కాటారం సీఐ నాగార్జునరావుకు, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో వాగ్వాదం జరిగింది. విగ్రహం, శిలాఫలకం ప్ర భుత్వ అనుమతి లేకుండా ఆవిష్కరించేది లేదని సీఐ అ భ్యంతరం తెలిపారు. దీంతో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కలుగజేసుకొని పోలీసులను ప్రశ్నించడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరకు అనేక ఉద్రిక్తతల నడుమ భీం విగ్రహాన్ని ఆవిష్కరించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఆదివాసీ నాయకపోడు సేవాసమితి నాయకులు గుంటి రమేశ్, గడ్డం లచ్చయ్య, రామస్వామి పాల్గొన్నారు.

జాతీయ గీతాలాపనలో పాల్గొన్న గ్రామస్తులు

రెండేళ్లుగా జాతీయ గీతాలాపన

గణపురం, అక్టోబర్ 25: మండలంలోని చెల్పూర్‌లో జాతీయ భావం పెంపొందించేందుకు రెండేళ్లుగా జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో 24 అక్టోబర్ 2022న ప్రారంభమైన సామూహిక గీతాలాపన ప్రతిరోజూ చెల్పూర్ గాంధీ జంక్షన్‌లో చేస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. పొనగంటి మలహాల్ రావు, కొత్త వెంకన్న, ఐతె రమేశ్, శ్రీనివాస్, రఘు, నర్సయ్య పాల్గొన్నారు.

ప్రజా రక్షణ కోసమే పోలీసుల సేవలు

ఏటూరునాగారం, అక్టోబర్ 25 : ప్రజా రక్షణకోసం పోలీసులు సేవలు అందిస్తున్నారని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండలంలోని రొయ్యూరు గ్రామంలో పోలీసు అమరువీరుల సంస్మరణ సభలో భాగంగా శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగుగోలు చూసుకోవాలని కోరారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలో సమావేశాలు ఏర్పాటు చేసి మొబైల్ వాడకంపై అవగాహన కల్పించారు. తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు కార్యక్రమాల్లో రొయ్యూరు గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

గణపురం, అక్టోబర్ 25: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని ఓపీ రిజిస్టర్ చూశారు. రోగులకు రక్త నమూనాలు ఎన్ని జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వోతో పాటు ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ టీం రాగా వారు దవాఖానలో మౌళిక వసతులు సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు సమస్యలను డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తు స్వీకరణ పత్రం విడుదల

కృష్ణకాలనీ, అక్టోబర్ 25 : జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు జర్నలిస్టుల ఇంటి స్థలాల దరఖాస్తు స్వీకరణ పత్రం విడుదల చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు అప్లికేషన్ నింపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీశ్‌కుమార్, సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీకి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, టెంజు అధ్యక్షుడు కుంటు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌తో పాటు సీనియర్ రిపోర్టర్ సారేశ్వర్‌రావు, సనిగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన నాయకులు

ఏటూరునాగారం, అక్టోబర్ 25 : ఎస్సీ వర్గీకరణ విరమించుకోవాలని కోరుతూ భద్రాచలం నుంచి ప్రారంభించే మాలల పాదయాత్రకు మండలం నుంచి మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఎస్సీ వర్గీకరణపై నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు జెల్ల ప్రభాకర్, వేల్పుల సమ్మక్క, పసుల అశోక్, మ ధు, కాళ్ల రామకృష్ణ, పెయ్యల సమ్మయ్య, గంపల నర్సయ్య, బోడ సారయ్య, దాసరి కృష్ణ, మాదిరి రాంబాబు, రమేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలపై న్యాక్ బృందం అధ్యయనం

అధ్యాపకులతో మాట్లాడుతున్న న్యాక్ బృందం

ఏటూరునాగారం, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో అందుతున్న సదుపాయాలు, బోధన పద్ధతులు, విద్యా ప్రమాణాలపై నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం రెండు రోజులు అధ్యయనం చేసిందని ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. శుక్రవారం ఆమె ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను ఎన్ఏఏసీ ప్రాంతీయ కార్యాలయానికి పంపించారని పేర్కొన్నారు. కళాశాలలో రికార్డుల నిర్వహణ, ల్యాబ్స్ పరిశీలించారని, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. డిజిటల్ వీడియో రికార్డింగ్ స్టూడియో వసతులను సభ్యులు సందర్శించినట్లు తెలిపారు. బృందంలో ప్రొఫెసర్ వెంకటచలపతి, డాక్టర్ నారాయణ, డాక్టర్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

త్రికూటాలయం వద్ద స్వచ్ఛభారత్

త్రికూటాలయం వద్ద పిచ్చిమొక్కలను తొలగిస్తున్న వలంటీర్స్

వెంకటాపూర్, అక్టోబర్ 26 : పురాతన ఆ లయాలను పరిరక్షించడంతో పాటు వాటి వద్ద స్వచ్ఛభారత్ చేపట్టాలని ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్పలో కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజంశాఖ, భారత పురావస్తుశాఖ, ఐకోమస్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాం 11వ రోజుకు చేరుకుంది. వలంటీర్స్, యువ టూరిజం క్లబ్ సభ్యులకు ఉదయం రామప్పలో యోగా గురువు రాంబాబు ఆధ్వర్యంలో గంటపాటు యోగా క్లాసులు నిర్వహించారు. పాలంపేటలోని రైతు వేదికలో ప్రొఫెసర్ యశోద ఠాగూర్ రిసెర్చ్ ఇన్ హిస్టరీ ఆఫ్ డ్యాన్స్ ఇన్ ఇండియాపై వివరించడంతోపాటు నృత్యరత్నావళిలోని నాట్యాలను నాట్యం చేసి చూపించారు. ప్రొఫెసర్ మల్లికార్జున్‌రెడ్డి జియో మార్ఫిక్ స్ట్రక్చర్స్ అండ్ హెరిటేజ్‌పైన, ప్రొఫెసర్ రతీశ్‌కుమార్ క్యారెక్టరైజేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ సస్టైనబుల్ మోర్టర్స్ ఫర్ రిపేర్ ఆఫ్ హెరిటేజ్‌పై వివరించారు. మధ్యాహ్నం రామప్ప చెరువు కట్టపైన గల త్రికూటాలయం వద్ద స్వచ్ఛభారత్‌లో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండుగరంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన ఎన్‌హెచ్ఆర్‌సీ బృందం

వైద్యులతో చర్చిస్తున్న విజయలక్ష్మి

మహదేవపూర్ (కాటారం), అక్టోబర్ 25 : కాటారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీ, బయ్యారం సబ్ సెంటర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) బృందం సభ్యులు పరిశీలించారు. ఆసుపత్రిలో వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. వార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను వైద్యాధికారి మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల సేవలు, చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు, బీపీ షుగర్ పేషెంట్లకు ఇచ్చే మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఉండే మందుల నిల్వల వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సీ స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎంలు పీ లక్ష్మి, కుమ్మరి రజిత, ఆశా కార్యకర్త కే లక్ష్మి పాల్గొన్నారు.

సర్వేకు చర్యలు తీసుకుంటున్నాం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25 : తెలంగాణ బీసీ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో సామాజిక వర్గాల విశ్లేషణ సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా బీసీ సంక్షేమ అధికారి టీ శైలజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సర్వేపై సంబంధిత అధికారులు, బీసీ కుల సంఘాల నాయకులతో ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడారు. నవంబర్ 2న హనుమకొండ కలెక్టరేట్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని కులాల, సామాజిక వర్గాల ప్రజలతో సర్వే పై చర్చించామని, రాజకీయ, ఆర్థిక, సామాజిక అభ్యర్థనలు, వినతిపత్రాలు కమిషన్‌కు అందజేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మెట్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఒక్కొక్కరు 6 సెట్లతో, పాటు అఫిడవిట్ (రూ.20/- నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై) సమర్పించాల్సి ఉంటుందనని తెలిపారు.

మతోన్మాద బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి

సీపీఎం మహా సభలో పార్టీ జిల్లా కార్యదర్శి సాయిలు

గణపురం, అక్టోబర్ 25 : బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన సీపీఎం మహా సభలకు ఆయన ముఖ్య అతిథిగాహాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, ఆదివాసీలు, కార్మికులు, పేదలపై అమానుషమైన దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తూ ప్రజల్లో హింసను ప్రేరేపిస్తున్నదన్నారు. అలాగే బీజేపీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో సీపీఎం కృషితో అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని వారు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెన్నూరి రమేశ్, జిల్లా కమిటీ సభ్యుడు గుర్రం దేవేందర్, మండల నాయకులు ఆకుల రవి, బ్రహ్మచారి, రమ, పీ శ్రీదేవి, అనూష, సుశీల, అడప విజయ, ఎం సదయ్య పాల్గొన్నారు.

కుమ్రంభీం స్ఫూర్తితో ముందుకు సాగాలి

కుమ్రంభీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహాముత్తారం, అక్టోబర్ 25 : కుమ్రంభీం స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నాయకపోడు సేవా సంఘం మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం పిలుపునిచ్చారు. భీం వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం యామన్‌పల్లిలోని ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్, టీపీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు పిల్లి నాగయ్య, ఆదివాసీ నాయకుడు తోట దేవరాజు, ఇనుముల వెంకటేశ్, బెల్లంకొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

వెంకటాపూర్/గోవిందరావుపేట, అక్టోబర్ 25 : మారుమూల ప్రాంతాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలోని రామాలయం చుట్టూ రూ.5లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను, చల్వాయి గ్రామంలోని కిచెన్ షెడ్‌లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్‌తో కలిసి మంత్రి